COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : మార్చి 31, 2016
విజయవాడ

## పెరిగిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలి.

రాష్ట్ర ప్రజలపై రూ. 236కోట్లు విద్యుత్‌భారం మోపడాన్ని భారతకమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఖండిస్తున్నది. గృహ వినియోగదారుల ఛార్జీలు పెంచలేదంటూనే మూడు గ్రూపులుగా విడదీసి ప్రజలపై ముఖ్యంగా దిగువ మధ్యతరగతి వారిపై భారం వేసింది. ఉదా:- గతంలో 100 యూనిట్లు వాడే కుటుంబం నెలకు 202.50పై॥లు చెల్లించేదల్లా ఇప్పుడు రూ. 260లు చెల్లించవలసి వస్తోంది. అంటే వారిపై పెరుగుదల భారం సుమారు 30% అన్నమాట. గతంలో ఆ నెల వినియోగాన్ని బట్టే ఏ నెలకానెలా ఛార్జీలు వర్తించే పద్ధతి ఉన్నప్పుడు అధికంగా విద్యుత్ వినియోగించిన 2,3 నెలలకే ఈ భారం పడేది. ఇప్పుడు ఈ గ్రూపుల చేయడంతో సంవత్సరం పొడుగునా అదనపు టారిఫ్‌ను చెల్లించవలసి వస్తోంది. కాబట్టి గృహవినియోగదారుల గ్రూపింగు పద్ధతిని, ఈ పెంపుదలను ఉపసంహరించుకోవాలని సిపియం డిమాండ్ చేస్తుంది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి